## నూరేళ్లకు పైనాటి మాట!

అబ్రహాం లింకన్ అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైనాడు. తన మంత్రివర్గాన్ని (అమెరికా రాజ్యాంగంలో మంత్రులని సెక్రటరీలు అంటారు) నియమించుకోవలసిన సమయం వచ్చింది.

స్వాభావికంగదా! ఎన్నో రాష్ట్రాలలో ఎంతో మంది నాయకుల సహకారంతో ఎన్నికైనాడు. అన్ని రాష్ట్రాలలోనూ అతనికి అభినందన సభలు జరుగుతున్నయ్! ఆ సభా నిర్వాహకుల అందరి మొఖాల్లోనూ మంత్రి పదవుల మీద ఆశలు కన్పిస్తున్నయ్! అందరూ తన పార్టీవారే! తనను మనస్ఫూర్తిగా బలపరచి గెలిపించినవారే! కాని మంత్రి పదవులు ఎంత మందికి ఇవ్వగలడు? ఎవరికి కాదనగలడు?

పెద్ద సందిగ్ధంలో పడ్డాడు! ఒక దశలో విసుగుకూడా పుట్టింది!

ఒక అభినందన సభలో ప్రసంగిస్తూ ఒక కథ చెప్పాడు.

"అనగా అనగా ఒక రాజు! రాజుకి ఒక మంత్రి ఉండాలి కదా! ఉన్నాడు! ఆ రాజుకి వేట అంటే మహా ఇష్టం! వేటకు ముహూర్తాలు పెట్టడం, తగిన ఏర్పాట్లు చేయించడం మంత్రి పని! అందులో ఆ మంత్రి మహా మేధావి! త్రికాలజ్ఞుడు! ముహూర్తాలు పెట్టడంలో దిట్ట!

ఒక రోజు వేటకి మంచి ముహూర్తం నిర్ణయించి —కావలసిన ఏర్పాట్లన్నీ చేశాడు!

రాజుగారు మంచి మార్బలంతో వేటకి బయలుదేరి వెళుతున్నాడు.

రాజు పల్లకీలో కూర్చున్నాడు! ప్రక్కన మంత్రిగారు గుర్రంమీద వెళుతున్నారు!

ఊరి బయటికి వెళ్ళేటంతకి- సాయం

# మంత్రి పదవులు- వారసత్వపు హక్కు!!

డి.వి. నరసరాజు

కాలం అయింది!

ఉతికిన బట్టలు గాడిద మీద వేసుకొని ఒక చాకలి వూళ్ళోకి వస్తున్నాడు!

రాజుగారికి నమస్కరించి "ఎక్కడికి స్వామీ! ప్రయాణం" అని అడిగాడు!

'వేటకి' అన్నాడు మంత్రి!

"అదేమిటిస్వామీ! ఇప్పుడు పోతున్నారు? రాత్రికి వాన వస్తుంది" అన్నాడు చాకలి!

"ఛ! ఛ!" అని నవ్వేశాడు మంత్రి! "తిథి, వార, నక్షత్రాలు చూసే ముహూర్తం పెట్టాను! అయినా ఈ ఋతువులో వర్షమేమిటి, నీ మొఖం!" అన్నాడు!

రాజుగారు వేటకి వెళ్ళారు! చాకలి ఇంటికి వెళ్ళాడు!

సిబ్బందితో రాజుగారు అడవిలోని తమ గుడారాలకు చేరే సరికి – ఉరుములు మెరుపులతో కుంభవృష్టిగా వర్షం ప్రారంభమైంది!

వేట సాగలేదు. వర్షంలో తడిసి అందరూ తిరిగి ఆ రాత్రే రాజధాని చేరుకున్నారు!

మరునాడు రాజుగారికి చాకలి చెప్పింది జ్ఞాపకం వచ్చింది. త్రికాలజ్ఞుడైన మంత్రికే తెలియనిది – చాకలికి ఎలా తెలిసింది – వర్షం వస్తుందని?

చాకలిని పిలిపించాడు! వాణ్ణే మంత్రి చేయాలని దాదాపు నిర్ణయించుకొన్నాడు! అడిగాడు!

"రాత్రి వర్షం వస్తుందని ముందే నీకెలా తెలిసింది" అని

"అబ్బే! నాకేం తెలుసు బాబూ! నాకా జ్ఞానం తెలివా?" అన్నాడు చాకలి చిరునవ్వుతో!

'మరి ఎవరు చెప్పారు?'

"నా గాడిద! వర్షం వస్తుందని దానికి ఒక పూట ముందే తెలుస్తది! అప్పుడు అది చెవులు ఒక పాదిరిగా నిక్కబొడతది! అదే నాకు గుర్తు" అన్నాడు చాకలి

వెంటనే రాజుగారు ఆ గాడిదను రప్పించి, సకల మర్యాదలతో సత్కరించి, తన మంత్రిగా







నియమించుకొన్నారు"

అని యీ కథ చెప్పి —

"మంత్రి పదవులపై గాడిదలకు వారసత్వపు హక్కు ఆనాటి నుంచి ప్రారంభమైంది" అని తన ఉపన్యాసం ముగించాడు లింకన్!

---

## ఉత్తరాలు

(4వ పేజీ తరువాయి)

ప్రయోగం విటలో శ్రీనివాస్ ఉద్దేశ్యమేమిటి? కృష్ణకు అంద్ర అంటూ ఎందుకు కోటి ఆదివాసి సంభవిస్తాని. ఆయన చెప్పిన్న చిత్రాల సంఖ్య పెచ్చు ఆయన చిత్రాలకు వస్తున్న కలెక్షన్లు ఎవరి చిత్రాలకు వస్తున్నవి? ఆయన ఈనాడు ఒకగొప్ప నిర్మాత. శ్రీనివాస్ ఈ విషయాన్ని గమనించాలని కోర్తాను

జనాజి కోటేశ్వరరావు (శీతనపల్లి)